



# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక







కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 ఆదివారం 06-09-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04


## మోదీని కలవడానికి ట్రంప్ ఆసక్తిగా ఉన్నారన్న సెర్గియో గోర్

- ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు.. అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!
- డిసెంబర్‌లో జీ20 సదస్సు కోసం అమెరికా పర్యటనకు మోదీ
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారయ్యే సూచనలు
- 500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం
- భారత్ విశ్వసనీయ రక్షణ భాగస్వామి అన్న గోర్



జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు

## వందలాది చిన్నారుల గల్లంతు.. కష్టంగానే ఆచూకీ!

- నేపాల్-చైనా సరిహద్దులో ఘోర వరద విపత్తు
- వందలాది చిన్నారులు సహా 5,000 మందికి పైగా గల్లంతు
- ధ్వంసమైన నెట్‌వర్క్‌లతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం
- 17,000 మంది పిల్లలకు తక్షణ సహాయం అవసరమన్న యూనిసెఫ్
- మృతుల సంఖ్య 1,200 దాటడంతో కొనసాగుతున్న సహాయక చర్యలు



నేపాల్‌లో సంభవించిన ఘోర వరద విపత్తు పెను విషాదాన్ని మిగిల్చింది. ఈ జల ప్రళయంలో వందలాది మంది చిన్నారులు సహా వేలాది మంది

## కొండా సురేఖకు అధికారిక భద్రత ఉపసంహరించుకున్న రేవంత్ ప్రభుత్వం



- మంత్రివర్గం నుంచి కొండా సురేఖ తొలగింపు
- మంత్రి హోదాలో కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం వెనక్కి
- ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ గన్‌మెన్లను రీకాల్ చేసిన ప్రభుత్వం
- మంత్రి పదవి నుంచి తొలగించిన మరుసటిరోజే చర్యలు
- ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ

తెలంగాణ మాజీ మంత్రి కొండా సురేఖకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక భద్రతను

## రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ రహస్యాలు బహిర్గతం

# ‘తెలుగు స్క్రైబ్’పై సైబర్ క్రైమ్ కేసు

- సీఎం రేవంత్ రెడ్డి భద్రతా సమాచారం లీకేజీపై కేసు
- ‘తెలుగు స్క్రైబ్’ ఎక్స్ ఖాతా నిర్వాహకులపై సీఎస్‌వో ఫిర్యాదు
- నిమిషాలవారీ షెడ్యూల్, బ్లడ్ గ్రూప్ వివరాలు బహిర్గతం
- ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి అంటున్న తెలుగు స్క్రైబ్
- ఖైరతాబాద్ నుంచి సైబర్ క్రైమ్ పోలీసులకు కేసు బదిలీ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు సంబంధించిన అత్యంత రహస్య భద్రతా సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారన్న ఆరోపణలపై ‘తెలుగు స్క్రైబ్’ అనే ఎక్స్ ఖాతా నిర్వాహకులపై కేసు నమోదైంది.

## కొండా సురేఖను తొలగించారు

పొంగులేటి సంగతి ఏమిటి?: హరీశ్ రావు



- రేవంత్ ను వ్యక్తిగతంగా విమర్శించారనే కొండా సురేఖపై వేటు వేశారన్న హరీశ్
- 22ఏ పేరుతో రైతులను పీడిస్తున్న పొంగులేటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న
- భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నాడని మండిపాటు

తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి

# ఇరాన్‌పై ఉచ్చు బిగిస్తున్న అమెరికా

- 2027 వరకు బలగాల మోహరింపు పొడిగింపు!
- ఇరాన్‌పై వ్యూహంలో భాగంగా 50,000 మంది సైనికులు, 19 యుద్ధ నౌకల మోహరింపు
- సైనికుల సేవా కాలం పొడిగింపుతో వారిపై పెరుగుతున్న తీవ్ర ఒత్తిడి
- సైనిక చర్యలతో పాటు ఇరాన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే అమెరికా లక్ష్యం
- ఎప్పుడైనా దాడికి సిద్ధమంటూ ఇరాన్‌కు ట్రంప్ బహిరంగ హెచ్చరిక



పశ్చిమాసియాలో ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతంలో మోహరించిన తమ సైనిక బలగాల గడువును 2027 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఇది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు యుద్ధ విషయంలో మరిన్ని ప్రత్యామ్నాయాలు ఇచ్చేందుకు ఉద్దేశించిన దీర్ఘకాలిక సైనిక వ్యూహంలో భాగమని ‘వాల్ స్ట్రీట్ జర్నల్’ తన కథనంలో వెల్లడించింది. ఇరాన్‌పై సైనిక చర్యలు,

## ఎవరెస్ట్ మంచుకు కొత్త ప్రమాదం

షాకింగ్ విషయాలు వెల్లడించిన అధ్యయనం



- ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కార్యకలాపాలతో మంచు కరుగుదల
- 2023లో 8.49 లక్షల మెగాజౌళ్ల వేడి విడుదల
- ఈ వేడి 2,492 టన్నుల మంచును కరిగించగలదు
- మూత్ర విసర్జనతో వెలువడే వేడినీ అధ్యయనంలో లెక్కింపు
- 32 ఏళ్లలో బేస్ క్యాంప్ ఉష్ణోగ్రత 0.28 డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరిగింది

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన

## బెంగాల్ ప్రభుత్వ సలహాదారుగా మిథున్ చక్రవర్తి సీఎం కీలక ప్రకటన



- బెంగాల్ ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారుగా మిథున్ చక్రవర్తి నియామకం
- కోల్‌కతాలో రూ.25 కోట్లతో ‘ఉత్తమ్ కుమార్ ఫిలిం సెంటర్’కు శంకుస్థాపన
- ఫిలిం సెంటర్ రూపకల్పనలో ప్రభుత్వ జోక్యం ఉండదన్న సీఎం సువేందు
- నందన్ కల్చరల్ సెంటర్ మాదిరిగా మూడు విభాగాలతో నిర్మాణం
- వర్షాకాలం ముగిసిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభం

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి

## రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే



- పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తున్న ఆంధ్ర పేపర్ మిల్లు
- రాజమండ్రి కాలుష్యంలో సగం ఆ పరిశ్రమ వల్లేనన్న పవన్
- పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- కోర్టు కేసులను వేగవంతం చేయాలని న్యాయవాదులకు ఆదేశాలు
- స్వచ్ఛ గోదావరి లక్ష్యంగా ముందుకెళతామన్న ప్రభుత్వం

రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ లిమిటెడ్ (ఏపీఎల్) తీరుపై రాష్ట్ర పర్యావరణ, అటవీ

## అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం



- ఏపీ అక్షరాస్యతపై మంత్రి లోకేశ్ ప్రకటనను తప్పుబట్టిన జగన్
- ఇది పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడిన ప్రచారమని విమర్శ
- కేంద్ర ప్రభుత్వ గణాంకాలను ఉటంకిస్తూ వివరణ ఇచ్చిన మాజీ సీఎం
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గుతున్నారని ఆందోళన వ్యక్తీకరణ
- విద్యాశాఖపై దృష్టి పెట్టాలని లోకేశ్‌కు సూచించిన జగన్

ఏపీలో అక్షరాస్యత రేటు

# ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలతో చంద్రబాబు రేపు కీలక భేటీ

- పీఆర్సీ, కరవు భత్యం తదితర అంశాలపై చర్చించనున్న సీఎం
- నిన్న చంద్రబాబును కలిసిన ఏపీ జేఏసీ నేతలు
- ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న ముఖ్యమంత్రి



ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో రేపు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని

# ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలతో చంద్రబాబు రేపు కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి - ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. కొత్త పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలుతో పాటు కరవు భత్యం బకాయిలు తదితర కీలక అంశాలపై ఈ భేటీలో సమగ్రంగా చర్చించనున్నారు. నిన్న సచివాలయంలో ఏపీ జేఏసీ నాయకులు ఎ. విద్యాసాగర్, డీవీ రమణ, భారతీ ప్రసాద్ తదితరులు సీఎం చంద్రబాబును కలిశారు. ఉద్యోగ వర్గాల్లో నెలకొన్న ఆందోళనలను, ఆర్థికేతర సదుపాయాల పెండింగ్ అంశాలను విద్యాసాగర్ సీఎంకు వివరించి, తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి... ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యంత కట్టుబడి ఉందో స్పష్టం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగులకు అందాల్సిన న్యాయమైన ప్రయోజనాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా చర్చలు జరుపుతున్న తరుణంలో, ఉద్యోగ సంఘాలు తొందరపడి ఆందోళన బాట పట్టడంపై సీఎం చంద్రబాబు కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సమగ్ర చర్చల వేదిక అందుబాటులో ఉన్నప్పుడు కొద్దిగా ఓర్పు వహించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రితో భేటీపై హర్షం వ్యక్తం చేసిన ఏపీ జేఏసీ నేతలు... ప్రభుత్వం వైపు నుంచి సానుకూల చర్చల ప్రక్రియను స్వాగతిస్తున్నామని, సీఎం స్థాయిలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# కొండా సురేఖకు అధికారిక భద్రత ఉపసంహరించుకున్న రేవంత్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి - పూర్తిగా ఉపసంహరించుకుంది. మంత్రివర్గం నుంచి ఆమెను తొలగించిన మరుసటి రోజే ఈ చర్యలు తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మంత్రి హోదాలో ఆమెకు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ పరిధిలోని ప్రత్యేక గన్‌మన్లను ప్రభుత్వం తక్షణమే వెనక్కి పిలిపించింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వెలువడిన కొన్ని గంటల్లోనే ఆమె భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను రద్దు చేస్తూ అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో ఆమె అధికారిక కాన్వాయ్, ఎస్కార్ట్ భద్రత పూర్తిగా నిలిచిపోయాయి. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఒక వ్యక్తి మంత్రి పదవిలో లేనప్పుడు, వారికి కేటాయించిన ప్రత్యేక భద్రతను ఉపసంహరించడం సాధారణ ప్రక్రియ అని అధికారులు పేర్కొంటున్నారు. అయితే, మంత్రి పదవి నుంచి తొలగించిన వెంటనే ఇంత వేగంగా భద్రతను వెనక్కి తీసుకోవడంపై రాజకీయ విశ్లేషకులు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది కొండా కుటుంబానికి ప్రభుత్వం పంపిన ఒక బలమైన సంకేతంగా కొందరు భావిస్తున్నారు. ఈ వరుస పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖ తన భవిష్యత్ రాజకీయ ప్రస్థానాన్ని ఎలా మలచుకుంటారనే అంశం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆమె తదుపరి అడుగులపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# కొండా సురేఖను తొలగించారు

మొదటిపేజీ తరువాయి - మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్ నియోజకవర్గంలోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బందీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితాలోని పేదల భూములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమస్యలపై ప్రశ్నిస్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవమానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

# ఎవరెస్ట్ మంచుకు కొత్త ప్రమాదం.. షాకింగ్ విషయాలు వెల్లడించిన అధ్యయనం

మొదటిపేజీ తరువాయి - ఎవరెస్ట్ శిఖరం వద్ద మరో ఆందోళనకర విషయం బయటపడింది. బేస్ క్యాంప్‌లో పెరుగుతున్న మానవ కార్యకలాపాలు ఖుంబు హిమానీనదం కరుగుదలను మరింత పెంచుతున్నాయని తాజా అధ్యయనం తెలిపింది. వాతావరణ మార్పులతో పాటు ఇంధన వినియోగం, మనుషుల మూత్ర విసర్జనతో విడుదలయ్యే వేడి కూడా దీనికి కారణమవుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ప్రతి క్లైంబింగ్ సీజన్‌లో వేలాది మంది పర్వతారోహకులు, పర్యాటకులు, గైడ్లు, సిబ్బందితో సందడిగా మారుతుంది. వంట, విద్యుత్, వేడి కోసం ఎల్పీజీ, కిరోసిన్, పెట్రోల్ వాడుతున్నారు. వీటి నుంచి భారీగా వేడి విడుదలవుతోంది. మనుషుల మూత్ర విసర్జనను కూడా పరిశోధకులు లెక్కల్లోకి తీసుకున్నారు. 2023 వసంతకాలంలో బేస్ క్యాంప్‌లో విడుదలైన మొత్తం వేడి 8,49,174 మెగాజౌళ్లుగా అంచనా వేశారు. ఈ వేడి దాదాపు 2,492 టన్నుల మంచును కరిగించగలదని అధ్యయనం వెల్లడించింది. 1991 నుంచి 2023 వరకు ల్యాండ్సాట్ ఉపగ్రహ సమాచారాన్ని పరిశీలించగా బేస్ క్యాంప్ ప్రాంతంలో ఉష్ణోగ్రత ఏటా 0.28 డిగ్రీల సెల్సియస్ పెరిగినట్లు తేలింది. ఖుంబు హిమానీనదంతో పోలిస్తే ఇక్కడ వేడెక్కుతున్న వేగం దాదాపు రెండింతలుగా ఉంది. ప్రస్తుతం ఎవరెస్ట్ బేస్ క్యాంప్ హిమానీనదంపైనే ఉంది. పరిస్థితులు మరింత దిగజారితే క్యాంప్‌ను తరలించాల్సి రావచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. ప్రస్తుత క్యాంప్‌కు నైరుతి దిశలో స్థిరమైన నేలపై రెండు ప్రత్యామ్నాయ ప్రాంతాలను కూడా గుర్తించారు.

# ఇరాన్‌పై ఉచ్చు బిగిస్తున్న అమెరికా.. 2027 వరకు బలగాల మోహరింపు పొడిగింపు!

మొదటిపేజీ తరువాయి - ఆర్థిక ఒత్తిడి, అవసరమైతే విస్తృత స్థాయి యుద్ధం వంటి అంశాలను ట్రంప్ పరిశీలనలో ఉంచడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదట ఇరాన్‌పై స్వల్పకాలిక, నిర్ణయాత్మక సైనిక చర్యగా ప్రచారం చేసినప్పటికీ, ఇప్పుడు ఈ మోహరింపు భారీగా విస్తరించింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో సుమారు 50,000 మంది అమెరికా సైనికులు, 19 యుద్ధ నౌకలు, ఫైటర్ స్క్వాడ్రన్లు, వాయు రక్షణ విభాగాలు, పారాట్రూపర్లు మోహరించి ఉన్నారు. ఈ సుదీర్ఘ మోహరింపు కారణంగా అమెరికా సైనికులు, వారి కుటుంబాలు, సైనిక పరికరాలపై తీవ్ర భారం పడుతోందని 'వాల్ స్ట్రీట్ జర్నల్' పేర్కొంది. ఆర్మీ ఎయిర్ డిఫెండర్ల సేవా కాలాన్ని 9 నెలల నుంచి 12 నెలలకు పెంచారు. యూరప్, పసిఫిక్ ప్రాంతాల నుంచి వచ్చిన కొన్ని యూనిట్లు ఏడాదికి పైగా అక్కడే విధులు నిర్వర్తిస్తున్నాయి. నౌకాదళం కూడా ఇదే విధమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ప్రస్తుతం రెండు విమానవాహక నౌకలు, 13 గైడెడ్-మిసైల్ డిస్ట్రాయర్‌లతో సహా మొత్తం 19 యుద్ధ నౌకలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. యుద్ధం ప్రారంభంలో పంపిన యూఎస్ఎస్ డెల్బర్ట్ డి. బ్లాక్, యూఎస్ఎస్ ట్రూయన్స్ వంటి నౌకలు, వాటిలోని 300 మంది సిబ్బంది నెలల తరబడి విరామం లేకుండా సముద్రంలోనే గడుపుతున్నారు. అదే సమయంలో ట్రంప్ యంత్రాంగం ఇరాన్‌పై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి ప్రయోగించడం ద్వారా ఆ దేశ నాయకత్వాన్ని తిరిగి చర్చల టేబుల్‌పైకి తీసుకురావాలని వ్యూహరచన చేస్తోంది. ఆర్థిక ఒత్తిడితోనే ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని నిలిపివేస్తుందని, అందుకే ఈ యుద్ధాన్ని ముగిసినట్లుగా ప్రకటించడంపై ట్రంప్ తన సీనియర్ సహాయకులతో చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "హర్మూజ్ జలసంధిపై మాకు పూర్తి నియంత్రణ ఉంది. వాళ్ల ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోంది. ఇరాన్ ప్రజలు ఎప్పుడు తిరుగుబాటు చేస్తారు?" అని రాశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. "ఎప్పుడైనా, ఎక్కడైనా దాడులు చేసేందుకు అమెరికా పూర్తి సన్నద్ధంగా ఉంది. మేము వారి రాడార్ వ్యవస్థను ధ్వంసం చేశాం. వాళ్లు ఏం చేస్తున్నారో మాకు అన్నీ తెలుసు. వాళ్లు బాత్రూమ్‌కు వెళ్లినా మేము చూడగలం" అని వ్యాఖ్యానించారు. రాబోయే నవంబర్ మధ్యంతర ఎన్నికలపై ఈ యుద్ధం ప్రతికూల ప్రభావం చూపుతుందని ట్రంప్ సహాయకులు ఆందోళన చెందుతున్నప్పటికీ, ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకుని తాను నిర్ణయాలు తీసుకోవడం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. సైనిక చర్యలతో పాటు ఇరాన్ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా దెబ్బతీసి, ఆ దేశ వాణిజ్య భాగస్వాములపై ఆంక్షలు విధించడం ద్వారా ఇరాన్‌ను లొంగదీసుకోవాలన్నది అమెరికా వ్యూహంగా కనిపిస్తోంది.

# అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం

మొదటిపేజీ తరువాయి - 2024లో 72.6శాతం నుంచి 2026 నాటికి 82.1శాతానికి పెరిగిందంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2026 క్యాలెండర్ సంవత్సరం ఇంకా పూర్తి కానందున, అక్షరాస్యతకు సంబంధించి ఏ అధికారిక సంస్థ కూడా గణాంకాలను విడుదల చేయలేదని జగన్ స్పష్టం చేశారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్ఎస్ఎస్ఓ విడుదల చేసిన 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (పీఎల్ఎఫ్ఎస్) 2023-24 వార్షిక నివేదికను ఆయన ఉటంకించారు. దాని ప్రకారం.. 2023 జూన్ నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఏపీలో ఏడేళ్లకు పైబడిన వారిలో అక్షరాస్యత 72.6శాతంగా ఉందని, ఇదే 2018-19లో 69.1శాతంగా ఉండేదని గుర్తుచేశారు. అంతేకాకుండా, 2026 జులై 2న ప్రచురించిన పీఎల్ఎఫ్ఎస్ 2025 నివేదిక ప్రకారం.. 2025 జనవరి నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 71.4శాతంగా నమోదైందని తెలిపారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వం తప్పుడు వాదనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూడటం అత్యంత దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గి, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయని కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడీఐఎస్ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఇది ఆందోళన కలిగించే విషయమని జగన్ అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి ఎలా తీసుకురావాలనే దానిపై దృష్టి పెట్టాల్సింది పోయి, టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత వ్యూహాలతో తప్పుడు ప్రచారాలు చేసుకోవడంలో నిమగ్నమైందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి తన శాఖపై ఎక్కువ సమయం కేటాయించాలి కానీ 'రెడ్ బుక్ గవర్నెన్స్' మీద కాదని లోకేశ్‌కు హితవు పలికారు.

# రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ రహస్యాలు బహిర్గతం 'తెలుగు స్క్రైబ్'పై సైబర్ క్రైమ్ కేసు

మొదటిపేజీ తరువాయి - సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) కేబీ ఫ్రాంక్లిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రేవంత్ రెడ్డి జులై 13న ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనకు సంబంధించి ఆయన నిమిషం-నిమిషం కార్యక్రమం, జడ్-ప్లస్ భద్రతా ఏర్పాట్లు, సీఎస్‌వో అధికారిక మొబైల్ నంబర్, అత్యవసర పరిస్థితుల కోసం సీఎం బ్లడ్ గ్రూప్ వంటి సున్నితమైన వివరాలతో కూడిన వైర్‌లెస్ సందేశాన్ని సీఎం ప్రైవేట్ సెక్రటరీ కార్యాలయం నుంచి సంబంధిత అధికారులకు పంపించారు. అయితే, అదే రోజు ఈ రహస్య సమాచారాన్ని 'తెలుగు స్క్రైబ్' తమ ఎక్స్ ఖాతాలో ప్రచురించింది. దీంతో సీఎం భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక వివరాలు బహిర్గతమయ్యాయి. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కేబీ ఫ్రాంక్లిన్, జులై 14న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యంత గోప్యంగా ఉండాల్సిన సమాచారం బయటకు రావడం భద్రతకు ముప్పు కలిగించే చర్య అని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారుల్లో ఎవరో ఒకరు ఈ సమాచారాన్ని అక్రమంగా లీక్ చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తొలుత ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఉన్నతాధికారుల ఆదేశాలతో దర్యాప్తు కోసం దీనిని సైబర్ క్రైమ్ పోలీసులకు బదిలీ చేశారు. భారతీయ న్యాయ సంహిత, ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ కేసు నమోదుపై 'తెలుగు స్క్రైబ్' ఎక్స్ వేదికగా స్పందించింది. "ఢిల్లీ పర్యటనలపై వార్త రాసినందుకు రేవంత్ రెడ్డి మరో మెడల్ ఇచ్చారు. దేశంలో ఒక సీఎం తన పర్యటనలపై వార్త రాసినందుకు కేసు పెట్టడం ఇదే మొదటిసారి" అని తమ పోస్ట్‌లో పేర్కొంది. గతంలోనూ ఈ సోషల్ మీడియా హ్యాండిల్ ప్రభుత్వం, సీఎంపై విమర్శనాత్మక పోస్టులు పెడుతూ ఉండేది. ఈ ఏడాది ఏప్రిల్‌లో యూఏపీఏ సెక్షన్ కింద ఈ ఖాతా వివరాలు ఇవ్వాలంటూ పోలీసులు 'ఎక్స్'కు నోటీసులు పంపడం అప్పట్లో చర్చనీయాంశమైంది.

# రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే

మొదటిపేజీ తరువాయి - శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తూ, మరోవైపు గోదావరి నదిని తీవ్రంగా కలుషితం చేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. రాజమండ్రిలో సగం కాలుష్యానికి ఈ కంపెనీయే కారణమని ఆరోపించారు. పద్ధతి మార్చుకోకపోతే పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం దగ్గర నుంచి లైసెన్సు రద్దు వరకు ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేసి, తక్షణమే చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులను ఆదేశించారు.

### పుష్కర కాలంగా పన్ను ఎగవేత

2016 నుంచి కాతేరు గ్రామ పంచాయతీకి గానీ, రాజమండ్రి నగరపాలక సంస్థకు గానీ ఆంధ్ర పేపర్ మిల్లు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ ఆరోపించారు. స్థానిక సంస్థలకు సుమారు రూ. 21.34 కోట్ల మేర పన్నులు బకాయిపడిందని ఆయన తెలిపారు. పన్ను చెల్లించాలని అధికారులు నోటీసులు జారీ చేసిన ప్రతిసారీ, యాజమాన్యం కోర్టులను ఆశ్రయించి జాప్యం చేస్తోందని, బాధ్యత నుంచి తప్పించుకుంటోందని మండిపడ్డారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా సొంతంగా పన్ను మినహాయింపు ఇచ్చుకున్నారా? అని ఆయన నిలదీశారు.

### గోదావరిని కమ్మేస్తున్న కాలుష్యం

అధికారిక గణాంకాల ప్రకారమే రాజమండ్రి నగరంలోని మొత్తం కాలుష్యంలో సగం ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే వస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరం మొత్తం మీద రోజుకు 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అయితే, ఒక్క ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు వెలువడుతున్నాయని వివరించారు. ఈ వ్యర్థ జలాల్లో ప్రమాదకర రసాయనాలు నిర్దేశిత పరిమితికి మించి ఉన్నాయని పరీక్షల్లో తేలిందన్నారు. లాగూన్ల వద్ద సేకరించిన నీటి నమూనాల్లో బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) లీటరుకు 36 మిల్లీగ్రాములుగా ఉందని, ఇది ప్రమాణాల కన్నా 20 శాతం అధికమని తెలిపారు. అదేవిధంగా ఫాస్ఫేట్ 6 శాతం, సల్ఫైడ్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాల కన్నా ఏకంగా 70 శాతం అధికంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.

### పర్యావరణం, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం

పరిశ్రమ విడుదల చేస్తున్న కాలుష్యం వల్ల గోదావరి నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గి జలచరాల మనుగడకు ముప్పు వాటిల్లుతోందని, నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన, నీటి నాణ్యత క్షీణతతో ప్రజారోగ్యానికి హాని కలుగుతోందని, భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. గతంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించినా, యాజమాన్యం పట్టించుకోలేదని గుర్తుచేశారు.

### ఇక ఉపేక్షించేది లేదు..

నిబంధనలు ఉల్లంఘిస్తున్నందున పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం, జరిమానాలు విధించడం, కంపెనీని సీజ్ చేయడం, లైసెన్సును రద్దు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అయితే, పరిశ్రమలను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతోనే సంకీర్ణ ప్రభుత్వం ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చిందని తెలిపారు. గత మూడు నెలలుగా పీసీబీ అధికారులు సంస్థ ప్రతినిధులతో పలుమార్లు చర్చించినా స్పందన కరువైందని అన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే సమన్లు జారీ చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి కేసుల విచారణను వేగవంతం చేసేలా చూడాలని అడ్వకేట్ జనరల్, అదనపు ఏజీ, ఇతర ప్రభుత్వ న్యాయవాదులకు సూచించారు. 'స్వచ్ఛ గోదావరి - పవిత్ర పుష్కరాలు' నినాదంతో గోదావరి పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పర్యావరణవేత్తలు, పౌర సమాజం మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణకే తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!

మొదటిపేజీ తరువాయి - చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా-భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

### భారత స్థిరత్వం కీలకం

భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజనకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు.

### రక్షణ బంధం మరింత బలోపేతం

భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమెరికాతో భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తోందన్నారు.

### వరుస పర్యటనలతో బంధం బలోపేతం

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్టోబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. తక్కువ వ్యవధిలో విదేశాంగ మంత్రి రెండుసార్లు భారత్‌కు రావడం అరుదని గోర్ అన్నారు. మరికొందరు అమెరికా కేబినెట్ మంత్రులు, మూడు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉందన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా వచ్చే నాలుగు నెలల్లో మూడుసార్లు అమెరికా వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.

### క్వాడ్‌పై అమెరికా ప్రత్యేక ఆసక్తి

భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కూడిన క్వాడ్ కూడా ఇరు దేశాల భాగస్వామ్యంలో కీలకమని గోర్ అన్నారు. మానవతా సాయం, విపత్తుల నిర్వహణ, సైనిక సహకారం, కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, కీలక ఖనిజాల రంగాల్లో నాలుగు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. త్వరలో నాలుగు దేశాల నేతల శిఖరాగ్ర సమావేశం నిర్వహించేందుకు అమెరికా ఆసక్తిగా ఉందన్నారు.

# బెంగాల్ ప్రభుత్వ సలహాదారుగా మిథున్ చక్రవర్తి.. సీఎం కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి - సాంస్కృతిక సలహాదారు (కల్చరల్ అడ్వైజర్)గా బాలీవుడ్ ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి నియమితుడయ్యారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సువేందు అధికారి శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. కోల్‌కతా శివారులోని న్యూ టౌన్‌లో 'ఉత్తమ్ కుమార్ ఫిలిం సెంటర్' నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సువేందు అధికారి మాట్లాడుతూ.. రూ.25 కోట్ల వ్యయంతో ఈ ఫిలిం సెంటర్‌ను నిర్మిస్తున్నామని, ఇందుకు అవసరమైన నిధులను రాష్ట్ర సమాచార, సాంస్కృతిక శాఖ ఇప్పటికే మంజూరు చేసిందని తెలిపారు. ఫిలిం సెంటర్ డిజైన్‌ను ఖరారు చేసే బాధ్యతను పూర్తిగా బెంగాలీ సినీ రంగ నిపుణులకే అప్పగిస్తామని, ప్రభుత్వం ఇందులో ఎలాంటి జోక్యం చేసుకోదని ఆయన స్పష్టం చేశారు. "ఈ రంగంతో సంబంధం ఉన్నవారికే ఆ పనిలో పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. మా పని కేవలం మద్దతు ఇవ్వడమే. ప్రతి విషయంలో జోక్యం చేసుకోవడం సరికాదు" అని సీఎం అన్నారు. కోల్‌కతాలోని ప్రఖ్యాత నందన్ కల్చరల్ సెంటర్ మాదిరిగా ఈ కొత్త ఫిలిం సెంటర్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో మొత్తం మూడు విభాగాలు ఉంటాయి. మొదటి విభాగంలో 750 సీట్ల సామర్థ్యంతో రెండు సినిమా హాళ్లు, ఒక ప్రివ్యూ థియేటర్, ఫుడ్ కోర్ట్, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. రెండో విభాగంలో 1,000 సీట్ల ఆడిటోరియం, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఓపెన్-ఎయిర్ థియేటర్ ఉంటాయి. మూడో విభాగంలో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, పోస్ట్-ప్రొడక్షన్ కోసం అత్యాధునిక ల్యాబొరేటరీలు, స్టూడియోలు నిర్మిస్తారు. ఇప్పటికే సాయిల్ టెస్టింగ్, స్థల ఎంపిక పూర్తయ్యాయని, డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) ప్రక్రియ కొనసాగుతోందని సీఎం వివరించారు. వర్షాకాలం ముగిసిన వెంటనే పశ్చిమ బెంగాల్ హౌసింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు మొదలవుతాయని తెలిపారు. సెప్టెంబర్ 6 వరకు టాలీవుడ్ (బెంగాలీ చిత్ర పరిశ్రమ) కు చెందిన పలువురు ప్రముఖులను సన్మానించనున్నట్లు, ఈ సన్మాన గ్రహీతల ఎంపికలో కూడా ప్రభుత్వం జోక్యం చేసుకోదని, సినీ పరిశ్రమ కమిటీయే ఆ బాధ్యత తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

# వందలాది చిన్నారుల గల్లంతు.. కష్టంగానే ఆచూకీ!

మొదటిపేజీ తరువాయి - గల్లంతయ్యారు. కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, రోడ్లు, వంతెనలు పూర్తిగా ధ్వంసం కావడంతో గల్లంతైన వారిని, ముఖ్యంగా పిల్లలను గుర్తించడం అధికారులకు కష్టసాధ్యంగా మారింది. వారి ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనతో ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 26న నేపాల్-చైనా (టిబెట్) సరిహద్దులోని హిమాలయాల్లో భారీ హిమానీనదం కూలిపోవడంతో త్రిశూలి నదికి వరదలు పోటెత్తాయి. ఈ ఆకస్మిక వరదల ధాటికి చైనా-నేపాల్ సరిహద్దులోని గైరాంగ్ చెక్‌పాయింట్ సహా పలు పట్టణాలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు, రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయాయి. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం, నేపాల్‌లో మరణించిన వారి సంఖ్య 1,200 దాటింది. నేపాల్, టిబెట్ కలిపి గల్లంతైన వారి సంఖ్య 4,000 నుంచి 5,000 మధ్య ఉంటుందని అంచనా. గల్లంతైన వారిలో భారతీయులు, అమెరికన్లతో పాటు పలువురు విదేశీయులు కూడా ఉన్నారు. ఈ విపత్తులో చిన్నారులు తీవ్రంగా ప్రభావితమయ్యారు. యూనిసెఫ్ ప్రకారం, సుమారు 17,000 మంది పిల్లలకు తక్షణ మానవతా సహాయం అవసరం. వరదల కారణంగా 18 పాఠశాలలు పూర్తిగా నేలమట్టం కాగా, మరో 20 పాక్షికంగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం, సుమారు 230 నుంచి 250 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు గల్లంతయ్యారు. కుటుంబాల నుంచి విడిపోయిన పిల్లల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. యూనిసెఫ్ బృందాలు వారిని గుర్తించి, కుటుంబ సభ్యులతో కలిపేందుకు, మానసిక సహాయం అందించేందుకు కృషి చేస్తున్నాయి. గల్లంతైన వారిని కనుగొనడంలో 'తెగిపోయిన నెట్‌వర్క్‌లు' అతిపెద్ద సవాలుగా మారాయి. టెలిఫోన్, ఇంటర్నెట్ సేవలు పూర్తిగా స్తంభించాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో చాలా ప్రాంతాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయాయి. కేవలం హెలికాప్టర్ల ద్వారా మాత్రమే సహాయక బృందాలు అక్కడికి చేరుకోగలుగుతున్నాయి. దీంతో సహాయక చర్యలు, మృతదేహాల గుర్తింపు ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది.

# అమెరికాలోనూ వెల్లివిరిసిన కృష్ణభక్తి

**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్4 బ్లూమింగ్టన్ (ఇలినాయిస్):** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అమెరికాలోని చికాగో సమీప బ్లూమింగ్టన్‌లో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. ఘట్కేసర్‌కు చెందిన బెలిదే శ్రీకాంత్--సింధుజ దంపతులు తమ పిల్లలు నిశ్రుద్, క్రితిక, లకు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకృష్ణ నామస్మరణతో వారి ఇంట్లో పండుగ సందడి నెలకొంది. విదేశాల్లోనూ భారతీయ సంప్రదాయాలను కొనసాగిస్తూ పిల్లలకు సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను పరిచయం చేయడం అభినందనీయమని పలువురు అన్నారు.

## పిల్లల చేష్టలు తల్లిదండ్రులకు

# అప్రతిష్ట పదవులకు ఎసరు!



**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 4 :** మొన్న బండి.. నేడు కొండ.. పిల్లల వ్యవహారాలు తల్లిదండ్రులకు తలనొప్పిగా మారుతున్నాయి. పిల్లలు చేసే చిన్నచిన్న పొరపాట్లు, వివాదాస్పద వ్యవహారాలు చివరకు వారి తల్లిదండ్రుల పరువు ప్రతిష్టకే కాకుండా, వారు అనుభవిస్తున్న పదవులకూ ఎసరు తెస్తున్నాయి. రాజకీయ, ప్రజాజీవితంలో ఉన్న వారి కుటుంబ సభ్యుల ప్రవర్తనపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. పిల్లల చేష్టలకు తల్లిదండ్రులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుండ టంతో ప్రజాప్రతినిధులు, పదవుల్లో ఉన్న వారు తమ పిల్లల వ్యవహారశైలిపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం కనిపిస్తోంది. పిల్లల ప్రవర్తన.. తల్లిదండ్రుల పదవులపై ప్రభావం చూపుతుండటం చర్చనీయాంశంగా మారింది.

## నెక్కొండలో సీఎం రిలీఫ్ ఫండ్

## చెక్కు పంపిణీ - నిరుపేదలకు అండగా కాంగ్రెస్



**పోరు తెలంగాణ నెక్కొండ, సెప్టెంబర్ 5 :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 38,000 చెక్కును లబ్ధిదారురాలు మెరుగు సంధ్యకు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అందజేశారు. ఈరోజు నెక్కొండ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో లో జరిగిన ఈ కార్యక్రమంలో, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఈ చెక్కు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నెక్కొండ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షులు లావుడియా తిరుమల్, సొసైటీ చైర్మన్లు మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోలిశెట్టి బాను, వార్డు సభ్యులు మెరుగు విజయ్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు భూక్యా రమేష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు బోడ శ్రీకాంత్, బానోత్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి పేర్కొన్నారు

# ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా ఇందిరమ్మ గృహప్రవేశం



**మణుగూరు, సెప్టెంబర్5 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** మణుగూరు మండలం శివలింగాపురం గ్రామానికి చెందిన కోతపల్లి ఉపేంద్ర నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుచేతుల మీదుగా ప్రారంభించారు కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని, లబ్ధిదారుల కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇల్లు పూర్తిచేసుకుని గృహప్రవేశం చేసుకున్న ఉపేంద్ర కుటుంబానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా

# లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం ఆర్థిక సహాయం



**పోరు తెలంగాణ జన్నారం, సెప్టెంబర్ 5 :** పేద కుటుంబానికి సంబంధించిన వార్తకు స్పందిస్తూ, లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో లి?10,000/- ఆర్థిక సహాయాన్నిలిలి అందించడం జరిగింది.నిరుపేద నవ వధువు పెళ్లికి చేయుత గా చింతగూడ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన బిస్కుల రాములు సరోజ గార్ల కూతురు మానస పెళ్లికి లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం తరఫున 10,000/-- పదివేలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బండారు మారుతిరాజు, సెక్రటరీ గోలి రాము, కోశాధికారి రాంసింగ్,ఆర్ సి జక్కు భూమేష్, ఆర్ సి సెక్రటరీ కస్తూరి సతీష్ మల్లికార్జున్ , సామాజిక బాధ్యతలో భాగంగా ఆ కుటుంబానికి కొంతైనా అండగా నిలవాలనే ఉద్దేశంతో క్లబ్ సభ్యులు మరియు దాతలు ముందుకు వచ్చి ఈ సహాయాన్ని అందించారు. ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వడం, అవసరమైన వారికి అండగా నిలవడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యాలలో ఒకటని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ ఆర్థిక సహాయానికి తమ వంతు సహకారం అందించిన వారు బండారు మారుతి రాజు, గోలి రాము, జక్కు భూమేష్, ఎరాంసింగ్, మల్లికార్జున్ మ్యాదరి పేట, నరెందులో గోపి, గోలి మణి, విజయ్ కుమార్ సార్,సురేష్ అంజలి మెడికల్, అనుముల రాజన్న , వావిలాల రాజు, కస్తూరి సతీష్, మల్లేష్ ల్యాబ్, కొమురవెల్లి సందీప్, ఈ సందర్భంగా సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ లిలయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారంలి తరఫున కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో అవసరమైన వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.

## నేడు పాల్వంచలో ఘనంగా

# మిలాదున్నబీ కాన్ఫరెన్స్

### రబీఉల్ అవ్వల్‌ను పురస్కరించుకుని నిర్వహణ

### ముఖ్య వక్తల ప్రసంగాలు.. విద్యార్థులచే నాత్ షరీఫ్




**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 05(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** మహ్మద్ ప్రవక్త జన్మదిన మాసం రబీఉల్ అవ్వల్‌ను పురస్కరించుకుని పాల్వంచలోని సబ్‌స్టేషన్ సమీపంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు మిలాదున్నబీ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు దారుల్ ఉలూం నూరియా హనఫియా హిఫ్జ్ మదర్సా చైర్మన్ ఎండీ యాకూబ్ పాషా తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఒడ్డుగూడెంలోని దారుల్ ఉలూం నూరియా హనఫియా హిఫ్జ్ మదర్సా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్‌లో పలువురు ముఖ్య వక్తలు ప్రసంగించనున్నారు. మదర్సా విద్యార్థులచే నాత్ షరీఫ్ కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. సబ్‌స్టేషన్ పక్కన మదర్సా అధ్యక్షుడు షేక్ యూసుఫ్ నివాసం వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. అనంతరం భోజన సౌకర్యం కల్పించడంతో పాటు మహిళల కోసం ప్రత్యేక పరదా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మదర్సా అధ్యక్షుడు షేక్ యూసుఫ్, కోశాధికారి ఇక్బాల్, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు. ఇతర వివరాలకు 9848362129, 8520860785 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## ఇందిరా పార్కు ధర్నాలో

## పాల్గొన్న మాజీ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్



**మహేశ్వరం, సెప్టెంబర్ 5, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన హైడ్రా, 22ఏ నిషేధిత జాబితా వల్ల తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలైన సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ సంఘీభావంగా పాల్గొన్నారు. ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న అరాచకమైన పాలనను తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజులలో రాష్ట్రంలో బిజెపి పార్టీ పట్టం కట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 5, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** విద్యార్థులు ఉన్నత శిఖరానికి చేరుకోవడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రిన్సిపాల్ డాక్టర్ పట్నం చిన్న హనుమంతరావు తెలిపారు. శనివారం మాధవన్ జీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పట్నం చిన్న హనుమంతరావు మాట్లాడుతూ.. సమ సమాజాభివృద్ధికి ఉత్తమ ఉపాధ్యాయులు అందించే సేవలు అమూల్యమైనవని ఆయన తెలిపారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన సూచించారు. తద్వారా ఆ సంస్థకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్లు మహిపాల్, నాగస్వాతి, విమల హైమావతి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీవో 97 రద్దు చేయాలని ఎమ్మెల్యే నిరసన






**పోరు తెలంగాణ ప్రతినిధి// మెట్ పల్లి :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫీజు రియాంబర్స్మెంట్, జాబ్ క్యాలండర్, యూత్ డిక్లరేషన్, పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం జీఓ 97 రద్దు చెయ్యాలని విద్యార్థులతో కలిసి భారీ బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెదించేవరకు పోరాడతామని విద్యార్థులు హెచ్చరించారు.తక్షణమే జీఓ 97 రద్దు చెయ్యాలని విద్యార్థులు కోరారు.కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో 420 హామీలతో గద్దెనెక్కి ప్రజల భవిష్యత్తు అయోమయం చేసిన నీకు రాజకీయ భవిష్యత్తు లేదని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు.కేంద్ర,రాష్ట్రా ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వటం లేదు కానీ పేదలకు పింఛన్లు బంద్ చేస్తున్నారని ఎమ్మెల్యే అగ్రహించారు.

# సింగారం గ్రామానికి చెందిన ఊరుకొండ రమేష్‌కు రూ.4 లక్షల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు సెప్టెంబర్ 5 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామానికి చెందిన ఊరుకొండ రమేష్‌కు వైద్య చికిత్స నిమిత్తం రూ.4 లక్షల విలువైన ఎల్‌ఓసీ ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, కూచిపూడి బాబు, బత్తుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 5 జన్నారం :** స్థానిక శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జన్నారం భారత మాజీ రాష్ట్రపతి, మహానటుడు, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని "ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను" శనివారం రోజున అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల యాజమాన్యం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషించగా, వారి తల్లిదండ్రులు విద్యార్థులుగా మారి తరగతి గదుల్లో కూర్చోవడం విశేషంగా నిలిచింది. పిల్లలు ఉపాధ్యాయుల రూపంలో పాఠాలు బోధిస్తుంటే, తల్లిదండ్రులు క్రమశిక్షణతో వింటూ వారి బోధనా నైపుణ్యాన్ని తిలకించి మురిసిపోయారు. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత ప్రవర్తనను పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు/కరస్పాండెంట్ గారు మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలను అందించడమే తమ పాఠశాల ధ్యేయమని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ కస్తూరి సతీష్ కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, సంగీత విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ మునగపాటి నవీన్..



**మహేశ్వరం, సెప్టెంబర్ 5, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ తెలిపారు. శనివారం మహేశ్వరం గ్రామపంచాయతీ వద్ద రేషన్ కార్డు (స్మార్ట్) కార్డులను పంపిణీ చేశారు. అర్హులైన వారు ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులను అందజేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు ద్వారా నిత్యవసర సరుకులు అందడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్, వార్డు సభ్యులు బేబీ, సునీత, కిష్టమ్మ, సంజీవ, ఆజాం, స్వాతి, శాలిని, పరమేష్ ,శ్రీశైలం, వీరి బాబు, స్వప్న, రూకేష్, చంద్రమౌళి, గ్రామ పాలన అధికారి లింగారెడ్డి, పంచాయతీ సెక్రటరీ సుజాత గ్రామస్తులు పాల్గొన్నారు.



# బూర్గంపాడు మండలం కాంగ్రెస్ అడ్డ

జిల్లా కాంగ్రెస్అధికార

ప్రతినిధి పోతరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి



**బూర్గంపాడు సెప్టెంబర్ 5 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** : మండలముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన లక్ష్మీపురం గ్రామం నందు నిర్వహించారు ఈ సందర్భంగా. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో పార్టీ బలోపేతం, పార్టీ పునర్నిర్మాణము దిశగా అడుగులు వేయాలని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజుల ప్రజాపాలన అందిస్తూ ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి పలు అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు చేరువు చేయాలని కోరారు స్థానికఎమ్మెల్యే"పాయం వెంకటేశ్వర్లు " సారథ్యంలో...... అమలు చేస్తున్నందున అ సంక్షేమ కార్యక్రమాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకొని పోవాలని, అలాగే నియోజకవర్గభివృద్ధి కోసం అహర్నిశలు పాటుబడుతూ ప్రభుత్వంలోని మంత్రులు, ఇతర పెద్దలందరితో పలు దఫాలుగా చర్చించి వందల కోట్ల రూపాయలను నిధులు రూపంలో తీసుకొస్తున్న ఎమ్మెల్యే పాయం అడుగుజాడల్లో గ్రామాల వారీగా పార్టీ బలోపేతం అలాగే పార్టీని సమన్వయంగా ముందుకు తీసుకొని పోయేలా ప్రతిఒక్కరూ కృషిచేయాలనీ, రేపు రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సొసైటి, మార్కెట్ కమిటీ, ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని ప్రదర్శించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో.... పలు గ్రామాల సర్పంచ్'లు, ఆత్మ కమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ నాయకులు, గ్రామ కమిటీల నాయకులు, సీనియర్ నేతలు మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి..

అమలు చేసే వరకు పోరాటం..

బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పి. కౌశిక్ రెడ్డి..



**మహేశ్వరం, సెప్టెంబర్ 5, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. శనివారం వెయ్యి రోజుల విఫల పాలనపై మన్ సాన్ పల్లి చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మర్యాద రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ పాలనను అంతమొందించాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశం మేరకు జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజుల గడుస్తున్న యూత్ డిక్లరేషన్ పేరుతో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, నెలకు 4వేలు, విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రీయంబర్స్మెంట్, విద్యా భరోసా కార్డులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేయడంపై పోరుబాట పట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనను కొనసాగిస్తూనే ఉంటామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ ధూమ్ ధామ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్, సహకార బ్యాంక్ చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, అంబయ్య యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టైనీటాట్స్ హైస్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఉపాధ్యాయులు కొవ్వొత్తిలా కరిగిపోతూ సమాజానికి

వెలుగునిస్తారు: కరస్పాండెంట్ శెట్టి భాస్కర్





**పోరు తెలంగాణ,ఖమ్మం జిల్లా బ్యూరో కందరబోయిన నాగకృష్ణ, సెప్టెంబర్ 5:** స్థానిక బస్ డిపో రోడ్డులోని టైనీటాట్స్ హైస్కూల్‌లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులందరినీ దుశ్శాలువలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఒక ఉపాధ్యాయుడు తాను కొవ్వొత్తిలా కరిగిపోతూ ఇతరుల జీవితాల్లో జ్ఞానజ్యోతిని వెలిగిస్తాడని పేర్కొన్నారు. వెయ్యి మంది మతాచార్యుల కంటే ఒక ఉత్తమ ఉపాధ్యాయుడు మిన్న అని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయుడికి ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను మాత్రమే బోధించకుండా, మంచి విలువలు, క్రమశిక్షణ, నైతికత, సామాజిక బాధ్యతలను కూడా నేర్పుతారని అన్నారు. దేశాభివృద్ధికి బలమైన పునాదులు వేయడంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ తమ వృత్తి అనుభవాలను, ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని వివరించారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ తమ గురువుల పట్ల ఉన్న గౌరవం, కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆకట్టుకునే నృత్యాలు, ప్రసంగాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చల్లా సత్యనారాయణ, రవికుమార్, రాధాకృష్ణ, సవిత, పర్వీన్, లక్ష్మి, మంజుల, మౌనిక, నాగమణి, అలేఖ్య, సంధ్య, ఝాన్సీ, సత్యవతి, పద్మజ, లావణ్య, నాజియా, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంత ఎదిగినా గురువును మరువని శిష్యుడు చిన్ననాటి మాస్టారుకు పాదాభివందనం చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**మణుగూరు సెప్టెంబర్ 5: పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** : రాజకీయాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పటికీ, తనకు విద్యాబుద్ధులు నేర్పిన చిన్ననాటిగురువులను మరువకుండా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తన విధేయతను చాటుకున్నారు. గురుపూజోత్సవం (సెప్టెంబర్ 5) సందర్భంగా శనివారం ఆయన పినపాక మండల కేంద్రంలో నివాసం ఉంటున్న తన చిన్ననాటి గురువు, హైస్కూల్ తెలుగు మాస్టారు శ్రీ ఎల్లాప్రగడ రామ్మూర్తి ని స్వయంగా వారి ఇంటికి వెళ్లి మరీ ఆత్మీయంగా కలుసుకున్నారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా నేరుగా గురువు ఇంటికి చేరుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రామ్మూర్తి ని చూడగానే ఎంతో ఆప్యాయంగా పలకరించారు. ఆయనకు పూలబొకే అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గురువు పాదాలకు నమస్కరించి, నిండు మనసుతో వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఒక సాధారణ విద్యార్థి స్థాయి నుంచి నేడు పినపాక ఎమ్మెల్యేగా ప్రజాసేవలో ఉన్న తన శిష్యుడు, తనను గుర్తుపెట్టుకుని స్వయంగా ఇంటికి వచ్చి సత్కరించడం పట్ల తెలుగు మాస్టారు ఎల్లాప్రగడ రామ్మూర్తి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఉన్నత స్థానంలో ఉన్న ఒక ప్రజాప్రతినిధి తన చిన్ననాటి గురువును ఇంతటి గౌరవంతో సత్కరించడం నేటి తరానికి, విద్యార్థులకు ఆదర్శనీయమని పలువురు విద్యాభిమానులు, స్థానికులు ప్రశంసిస్తున్నారు. గురు-శిష్యుల బంధానికి ఈ కలయిక అద్దం పడుతోందని కొనియాడారు.






# ఆలూర్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

19 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** : ఆలూర్ మండల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండల విద్యాధికారి నరేందర్, ఎంపీడీవో లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఎంఈఓ నరేందర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో గొప్పదని అన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం వారిలో మరింత స్ఫూర్తిని నింపుతుందని తెలిపారు.ఎంపీడీవో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, సమాజానికి మంచి పౌరులను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని అన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే విద్యార్థుల భవిష్యత్తుతో పాటు సమాజ భవిష్యత్తు కూడా బంగారుమయం అవుతుందని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.అనంతరం 19 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎక్సైజ్ అధికారులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిశారు



**మణుగూరు సెప్టెంబర్ 5 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి** : కూరపాటి దాసు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కె నాగేశ్వరరావు, సిఐఎక్సైజ్ ఆర్ విజయ్ భాస్కర్, ఎస్సై ఎక్సైజ్ మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# ఇందుర్తిలో ఉపాధ్యాయ దినోత్సవం





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల సెప్టెంబర్ 5 భారత దేశపు రెండవ రాష్ట్రపతి గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకను ఓదెల మండలం ఇందుర్తి ప్రభుత్వ పాఠశాలలో మండల యాదవ సంఘం మాజీ అధ్యక్షులు కావాటి రాజు యాదవ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుల్లూరి శ్రీనివాస్ సహ ఉపాధ్యాయుడు మేకల కుమారస్వామి అంగన్వాడీ టీచర్ మారం సంధ్య , టీచర్ కంకణాల శివాంజలి , ఆయా చెలికాని భవాని,మారం సుధాకర్ రెడ్డి మద్దూరి శ్రీనివాస్ , సంజీవ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**పోరు తెలంగాణ మంచిర్యాల, సెప్టెంబర్ 5 :** భీమారం మండలం, కొత్తపల్లి గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను, విద్య వాలంటరీను సర్పంచ్ దుర్గం తిరుపతి శాలువాలతో ఘనంగా సన్మానించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గురువుల స్థానం ఉన్నతమైనదని అన్నారు. గురువులు మనలో జ్ఞానందకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదిస్తారని అన్నాడు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్గం జనార్దన్ వార్డ్ మెంబెర్ ఆకుదారి శ్యామల శంకర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాస్, ఉపాధ్యాయులు హీనా ఖాన్ వి వి మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్, షూస్ పంపిణీ



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు గ్రామ సర్పంచ్ గోజ్జి దేవేందర్ యూనిఫామ్‌లు, షూస్ పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తనవంతుగా ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ గోజ్జి దేవేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్‌తో పాటు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి ఈరవత్రి రాజశేఖర్ అండ

మోహన్ కుటుంబానికి ఆర్థిక సహాయం



ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి గుండెపోటుతో మృతి చెందిన తెలంగాణకు చెందిన పేద కార్మికుడి కుటుంబానికి ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవర్తి రాజశేఖర్ అండగా నిలిచారు. ఆలూర్ గ్రామానికి చెందిన కాచర్ల మోహన్ (40) ఉపాధి నిమిత్తం దుబాయ్‌లో ఉంటూ గత ఆగస్టు 4న గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఇరవర్త్రి రాజశేఖర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మోహన్ స్వగృహానికి వెళ్లి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. కుటుంబ పోషణ కోసం పరాయి దేశానికి వెళ్లిన మోహన్ అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. ఆయన మృతితో కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు.అలాగే మోహన్ కుటుంబ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర సహాయాలను అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈఆర్ ఫౌండేషన్ తరఫున కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి అత్యుత్తమ సేవలు అందించిన సర్వేపల్లి జయంతి వేడుకలు



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 5 ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లె ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు భారతదేశపు రెండవ రాష్ట్రపతి విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించుకోబడిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తవుటమ్ సంతోష్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి ఈ దేశ రాష్ట్రపతిగా అత్యుత్తమ సేవలు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సుమలత పూర్వ ప్రాథమిక పాఠశాల సిబ్బంది పద్మ , మానస. ,విద్యా అభిమాని యాదగిరి సమ్మయ్య.. లత. మధురమ్మ ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మద్దికల్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 5 :** భీమారం మండలం మద్దిపల్లి గ్రామం ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీ యుపిఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ పోతేం సమ్మయ్య ఉపాధ్యాయులు అందర్నీ శాలువలతో ఘనంగా సన్మానించారు అలాగే పాఠశాలలో ఉన్న అంగన్వాడి టీచర్ ను , ప్రీ ప్రైమరీ టీచర్ అపూర్వ ను శాలువా తో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో గొప్పదని కొనియాడారు పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాడి జనార్ధన్, సీనియర్ ఉపాధ్యాయులు సునీత, భాగ్యలక్ష్మి,ఆనంద్, అపూర్వ అంగన్వాడి టీచర్ వెంకటమ్మ పాల్గొన్నారు.

# భీమారం లో ఉచిత మెగా వైద్య శిబిరం



**పోరు తెలంగాణ,మంచిర్యాల, సెప్టెంబర్ 5 :** భీమారం మండల కేంద్రంలోని మాన్విక్ ఫార్మసీ ఆధ్వర్యంలో, సన్రైజ్ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంప్ లో 200 మందికి పైగా ఉచిత గుండె, షుగరు పరీక్షలు నిర్వహించి ,మదులు పంపిణీ చేయడం జరిగింది... సన్రైస్ హాస్పిటల్ డాక్టర్లు మాట్లాడుతూ,సన్రైస్ హాస్పిటల్ లో 150 బెడ్లు,25 మంది ఫుల్ టైం డాక్టర్లు కలిగి ఉండి ,ఆరోగ్య శ్రీ ,పవర్ డిపార్ట్మెంట్, బి ఎస్ ఎన్ ఎల్, ఎఫ్ సి ఐ, సింగరేణి ,40 రకాల ఇన్సూరెన్స్ ల ద్వారా నగదు రహిత వైద్య సదుపాయం అందుబాటులో ఉందని మండల ప్రజలు సన్రైస్ హాస్పిటల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని పషేంట్స్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మాన్విక్ క్లినిక్ డాక్టర్ రంజిత్ కుమార్ ( ఫార్మా . డి ), సన్రైస్ హాస్పిటల్స్ డాక్టర్ రమణి , డాక్టర్ భిక్షపతి , మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కొప్పుల ప్రశాంత్ ,గోగు శ్రీనివాస్ ,క్యాంప్ కో ఆర్డినేటర్ సతీష్ ,హాస్పిటల్ నర్సింగ్ స్టాఫ్ ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సదరం శిబిరంలో దివ్యాంగులకు మౌలిక వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ కె. హరిత.....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 05: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కె. హరిత శనివారం సందర్శించి దివ్యాంగులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వైద్య పరీక్షలను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. ఈ నెల 8వ తేదీ వరకు జరిగే శిబిరాలకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి హాజరయ్యే దివ్యాంగులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఓటరు జాబితా సవరణలో హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కె. హరిత....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 05: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో పేరు ఉన్న ఓటర్లకు హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేసి అవసరమైన ధృవపత్రాలను స్వీకరించాలని కె. హరిత సూచించారు. బూత్ స్థాయి అధికారులు నోటీసులను పంపిణీ చేసే సమయంలో ఓటర్లకు ధృవపత్రాలు సమర్పించాలని తెలియజేయాలని, సహాయ ఎన్నికల అధికారుల లాగిన్‌లోని వివరాలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ నెల 5, 6, 12, 13 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ప్రచార దినోత్సవాలు నిర్వహించి ఫారం 6, 7, 8 లు స్వీకరించాలని, నిర్ణీత గడువులోగా హియరింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర వార్షిక తనిఖీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి :** దోమకొండ, సెప్టెంబర్ 05, (పోరు తెలంగాణ న్యూస్ కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఐపీఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా ఈరోజు దోమకొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్రంగా వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసు ఫైల్స్, రిజిస్టర్లు మరియు ఇతర ముఖ్యమైన దస్తావేజులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించాలని, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును వేగవంతం చేసి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.

**సీసీటీఎన్స్ అప్లికేషన్‌పై ప్రత్యేక సూచనలు**

పోలీస్ శాఖలో సీసీటీఎన్స్ అప్లికేషన్ ప్రాధాన్యతను ఎస్పీ గారు వివరించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే కేసులు, దర్యాప్తు పురోగతి, అరెస్టులు, చార్జ్‌షీట్లు, ప్రాపర్టీ మరియు ఇతర సంబంధిత వివరాలను సీసీటీఎన్స్ లో ఎప్పటికప్పుడు ఖచ్చితంగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. సి సి టి ఎన్ ఎస్ లో డేటా ఎంట్రీ మరియు అప్‌డేటింగ్‌లో ఎలాంటి జాప్యం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.

**పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి**

పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించిన ఎస్పీ గారు, ప్రతి కేసులో దర్యాప్తును నాణ్యతతో పూర్తి చేసి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పెట్రోలింగ్ & బీట్ వ్యవస్థ బలోపేతం**

పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ మరియు బీట్ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలని, బీట్ సిబ్బంది తమ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**సీసీ కెమెరాల వినియోగం**

నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు మరియు ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాల కవరేజ్‌పై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.

**ప్రాపర్టీ నేరాల నివారణకు చర్యలు**

దొంగతనాలు, ఇళ్ల దొంగతనాలు మరియు ఇతర ప్రాపర్టీ నేరాలను అరికట్టేందుకు ముందస్తు నిఘా పెంచాలని, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. గతంలో ప్రాపర్టీ నేరాలకు పాల్పడిన వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, పరిసర ప్రాంతాలను పరిశీలించి స్టేషన్ నిర్వహణ, పరిశుభ్రత మరియు సిబ్బంది విధుల నిర్వహణపై తగు సూచనలు చేశారు.

**సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి**

ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో సమావేశమైన ఎస్పీ వారి విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన పోలీస్ సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం మరియు సమర్థవంతమైన పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. ఈ వార్షిక తనిఖీలో కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ బిక్కనూరు సీఐ నరేష్ దోమకొండ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతారు

ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానోత్సవాలు.....

జిల్లా కలెక్టర్ కె. హరిత.....





**పోరు తెలంగాణ సెప్టెంబర్ 05: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. జిల్లా కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి కలిసి 38 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. విద్యార్థులను సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని కె. హరిత అభిప్రాయపడ్డారు. శిష్యుల ఎదుగుదలనే గురుదక్షిణగా భావించే వ్యక్తి ఉపాధ్యాయుడేనని, తరగతి గదిలో విద్యార్థులను ప్రోత్సహించి ముందుకు నడిపే మార్గదర్శకులు వారేనని పేర్కొన్నారు. విద్యార్థులు వందశాతం హాజరయ్యేలా, అర్థమయ్యే రీతిలో బోధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, జిల్లాలో విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తుందని తెలిపారు.అనంతరం జిల్లా విద్యాశాఖ తరపున కలెక్టర్, అదనపు కలెక్టర్‌లను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగు చేస్తున్న రైతులకు బోనస్ పొందాలంటే ఆన్లైన్ తప్పనిసరి

మండల వ్యవసాయ అధికారి వెల్లడి



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ప్రభుత్వం సిఫార్సు చేసినటువంటి ఏడు రకాల వరి విత్తనాలను అనగా BPT-5204, KNM-1638, KNM-7715, CÉÕls y T, HMT, WGL-44, RNR-15048 రకాలను సాగుచేసిన రైతులు బోనస్ పొందాలంటే తన విత్తనం కొనుగోలు చేసిన డీలర్ వద్ద కచ్చితంగా ఆన్లైన్ చేసుకోవాలని ముప్కాల్ మండల వ్యవసాయ అధికారి సాయి కృష్ణ తెలిపారు.ఒకవేళ రైతు తన సొంత విత్తనం వాడిన లేకపోతే పరిశోధన స్థానాల నుండి విత్తనాలు కొనుగోలు చేసిన వ్యవసాయ కార్యాలయంలో స్వీయ ధృవీకరణ పత్రం అందజేయవలసి ఉంటుంది.కావున రైతులు ఎవరైనా పైన పేర్కొన్న రకాల వరి సాగు చేసి ఉంటే ఆన్లైన్లో నమోదు చేయించుకోగలరు.ఈ నెల 10 వరకు గడువు ముగుస్తుందని తెలిపారు.

# కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు

హర్షచౌదరి అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 05: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హర్షచౌదరి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేసిన హర్షచౌదరి జిల్లాలో చేపడుతున్న పలు కార్యక్రమాలపై చర్చించారు.

# కొత్తపల్లి కేజీబీవీ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పాఠశాలకు ప్రత్యేక అధికారిని జీ.వినోద మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కార్యచరణకు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. అధ్యాపకృతం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకాశం నుండి దిగివచ్చినట్టుగా శివాలయం కనువిందు చేస్తున్న అద్భుత దృశ్యం



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో కొలువుదీరిన శివాలయం శనివారం నీలి ఆకాశం నడుమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్మలమైన నీలాకాశం, ఆలయ శిఖరం, ప్రశాంతమైన పరిసరాలు కలగలిసి ఆకాశం నుండి దిగివచ్చినట్టుగా శివాలయం చూపరులను కట్టిపడేసే అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరించాయి. నిత్యం భక్తులతో సందడిగా కనిపించే ఆలయం, నీలిరంగు ఆకాశం నేపథ్యంతో మరింత శోభాయమానంగా దర్శనమిచ్చింది. మాస్టర్ ఫోటో స్టూడియో నిర్వహిస్తున్న ఇరుకుల్ల వీరేశం ఈ అందమైన దృశ్యాన్ని తన మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించారు. ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు లేకుండానే సహజంగా ఆవిష్కృతమైన ఈ దృశ్యం ఫోటోగా అందరి మనసులను దోచుకుంది. ఆలయ శిఖరం నీలాకాశాన్ని తాకుతున్నట్లుగా కనిపించడంతో చిత్రం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రకృతి అందానికి ఆధ్యాత్మికత తోడవడంతో ఈ దృశ్యం భక్తులు, స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. పోత్కపల్లి శివాలయం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తూ భక్తులకు ప్రశాంతతను అందిస్తోంది. ఆలయ పరిసరాల్లోని సహజ సౌందర్యం సందర్శకులను ఆకర్షిస్తోంది. సాధారణంగా కనిపించిన ఓ క్షణాన్ని తన కెమెరాలో బంధించిన వీరేశం, ప్రకృతి-ఆధ్యాత్మికతల అందమైన కలయికను చూపించారు. నీలి ఆకాశం కింద వెలుగొందుతున్న శివాలయ దృశ్యం ప్రస్తుతం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

# శాంభవి పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని శాంభవి పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5న జన్మించినారు.మన భారతదేశానికి మొట్టమొదటి ఉపరాష్ట్రపతి అదే విధంగా రెండవ రాష్ట్రపతిగా పదవిని అధిరోహించడం జరిగింది.ఈయన వృత్తి ప్రముఖ తత్వవేత్త ఉపాధ్యాయ రచయిత మరియు విద్యావేత్త.ఉపాధ్యాయ వృత్తికి ఎంతో భారతం ఇచ్చారు. అదేవిధంగా భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న 1954 సంవత్సరంలో అందుకున్నారు.ఈయన ప్రముఖ విశ్వవిద్యాలయం మద్రాస్ ప్రెసిడెంట్ కాలేజ్, మైసూర్ యూనివర్సిటీ, కలకత్తా యూనివర్సిటీ వంటి ప్రముఖ విశ్వవిద్యాల యలో విద్యాబోధన చేయడం జరిగింది. నా పుట్టినరోజు ని జరుపుకోవాలని ఉపాధ్యాయులను గౌరవించండి అని చెప్పిన గొప్ప తత్వవేత్త.ఈ రోజున జరుపుకునే గురుపూజోత్సవం మనకు జ్ఞానాన్ని అందించే గురువులకు పూలు ఇవ్వాలని చెప్పిన రచయిత మరియు గొప్ప విద్యావేత్త.గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు కాదు మనకు జ్ఞానాన్ని విలువలు క్రమశిక్షణ మంచి మార్గాన్ని చూపించే వారే గురువులని చెప్పినటువంటి మహనీయులు ఎటువంటి వారిని స్మరిస్తూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం శాంభవి హైస్కూల్లో జరుపుకోవాలని చాలా ఆనందదాయకం ఈ కార్యక్రమంలో చైర్మన్ మధుసూదన్ రాజు బొట్ల ఉపాధ్యాయులందరికీ మెమెంటో శాలువాతో సత్కరించడం జరిగింది , రవిన్ ప్రసాద్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ఇంద్రాణి మరియు వైస్ ప్రిన్సిపాల్ మంజుల ఉపాధ్యాయ బృందం పిల్లలు కార్యక్రమాన్ని దిగ్విజయ వంతంగా జరుపుకోవడం జరిగింది.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**జన్మనిచ్చేది తల్లిదండ్రులు... సార్ధకత చేకూర్చేది గురువులు**

**ఉపాధ్యాయులపై గురుతర బాధ్యత**

**హైస్కూల్ హెచ్ఎం శ్రవణ్ కుమార్**

**పోరు తెలంగాణ నెక్కొండ, సెప్టెంబర్ 5:** విద్యార్థులకు దిశా దశ నిర్దేశం చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందని నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు నెక్కొండ మండలం అప్పలరావుపేట జెడ్పీ హైస్కూల్ లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు అనంతరం జరిగిన సమావేశంలో



సభాధ్యక్షులు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే ఆ జన్మకు సార్థకతను చేకూర్చడానికి ఉపాధ్యాయులు శ్రమిస్తారని, విద్యార్థులను పరిపూర్ణ వ్యక్తులుగా తీర్చిదిద్ది ఆదర్శవంతమైన సమాజ రూపకల్పనలో భాగస్వాములు అవుతారని గుర్తు చేశారు. ఏ రంగంలో రాణించాలన్న ఉపాధ్యాయులే కీలక భూమిక పోషిస్తారని, గురువుల పట్ల గౌరవభావం, స్వీయ క్రమశిక్షణతో నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకు సాగే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్రనాథ్ ,గీత యాకయ్య, భూలక్ష్మి వెంకట్రాజం ,దయాకర్ లను విద్యార్థులు ఈ సందర్భంగా పూలమాల శాలువాతో సత్కరించారు కార్యక్రమంలో సునీత, సూరయ్య, కనకతారతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణానికి మార్గదర్శకం: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




**మణుగూరు, సెప్టెంబర్ 5: పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఎడ్యుకేషన్ స్కూల్‌లో శనివారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ లిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయుల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లి మాట్లాడుతూ, లివిద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమనిలి అన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి నడవడి, సామాజిక బాధ్యత వంటి ఉన్నతమైన లక్షణాలను పెంపొందిస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త లిడాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందనిలి లిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. దేశ భవిష్యత్తును నిర్మించే విద్యార్థులను తీర్చిదిద్దే గురువుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, సృజనాత్మకత, సామాజిక స్పృహ, మానవతా విలువలను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనిలి ఆకాంక్షించారు. పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాల కల్పనకు తన వంతు కృషి కొనసాగిస్తానని లిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

**ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించారు.**

ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లి పిలుపునిచ్చారు.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా మాచారెడ్డి పోలీసుల శాంతి కమిటీ సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి : సెప్టెంబర్ 5. (పోరు తెలంగాణ న్యూస్:)** : గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా, సోదరభావంతో జరగాలనే ఉద్దేశంతో మాచారెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాచారెడ్డి ఎస్ఐ విజయ్ కొండ మాచారెడ్డి, పాల్వంచ మండలంలోని వివిధ గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవం భక్తితో జరుపుకోవాలి.. నిమజ్జనం ప్రతి ఒక్కరి భద్రతతో జరగాలి అని సూచించారు. ఊరేగింపు, నిమజ్జనం సమయంలో విద్యుత్ ప్రమాదాలు, నీటిలో మునిగిపోవడం, ట్రాఫిక్ సమస్యలు వంటి ఘటనలు జరగకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. “పండుగ మన ఆనందం కోసం.. ఒక్క చిన్న నిర్లక్ష్యం ఆ ఆనందాన్ని విషాదంగా మార్చకూడదు” అని అధికారులు సూచించారు. పోలీస్ శాఖ, ఉత్సవ కమిటీలు, గ్రామ పెద్దలు, ప్రజలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సూచనలు, అభిప్రాయాలను అధికారులు స్వీకరించారు. “భక్తి -- భద్రత -- సోదరభావం” అనే స్ఫూర్తితో గణేష్ ఉత్సవాలను



ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించి ఆదర్శంగా నిలిచేలా అందరం కలిసి పనిచేద్దామని సమావేశంలో నిర్ణయించారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాచారెడ్డి మరియు పాల్వంచ మండలాల పెద్దలు, గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి, ఉత్సవాలకు సంబంధించిన నియమ నిబంధనలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా పండగకు ముందు, సమయంలో అనంతరం నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల సూచనలు పాటించాలని, శాంతియుతంగా మరియు భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను




నిర్వహించాలని సూచించడం జరిగింది.

# అంకుసాపూర్ పాఠశాలకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**విద్యార్థుల సంఖ్య పెంపు.. డ్రాపౌట్ తగ్గింపులో విశేష కృషి.....**

**పోరు తెలంగాణ సెప్టెంబరు 05:కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాగజ్నగర్ మండలంలోని ఎంపీయూపీఎస్ అంకుసాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి శశికాంత్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కే హరిత, అడిషనల్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి చేతుల మీదుగా శనివారం ఆయన ఈ అవార్డును అందుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచడం, విద్యార్థుల డ్రాపౌట్‌ను తగ్గించడం, పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరచడం వంటి అంశాల్లో శశికాంత్ చేసిన విశేష కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న శశికాంత్‌ను పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఆడే ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్, మాజీ



# సిర్పూర్ మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్ప మీడియా సమావేశం

**ఖబర్దార్ సవాల్ కు సవాల్**

**అంటున్న కోనేరు కోనప్ప....**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్**

**వాక్యాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ**

**శాసనసభ్యులు కోనేరు కోనప్ప.....**

**రాజకీయంగా ఎవరి సత్తా ఏంటి**

**అనేది ప్రజలకు తెలుసు....**

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 05: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో రాజకీయ వేడి రాజుకుంది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ దండే విఠల్ చేసిన విమర్శలకు సిర్పూర్ మాజీ



ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. కాగజ్‌నగర్‌లోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దండే విఠల్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు కోనప్ప. “ఖబర్దార్ బిడ్డా... నువ్వు నేను తేల్చుకుందాం రా... నేను ఇంటికాడనే ఉంటా” అంటూ ఎమ్మెల్సీ దండే విఠల్‌కు సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై 2024 వరకు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించిన కోనప్ప... ప్రాజెక్టు తరలిపోతున్న సమయంలో ఎందుకు అడ్డుకోలేదని, కనీసం వినతిపత్రం కూడా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. తనపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సూచించిన కోనప్ప. రాజకీయంగా ఎవరి సత్తా ఏంటో ప్రజలకు తెలుసన్నారు. 2024 ఎన్నికల్లో తనకు, దండే విఠల్‌కు వచ్చిన ఓట్లను ప్రస్తావిస్తూ ఇద్దరి రాజకీయ బలాబలాలను ప్రజలు గమనించారని వ్యాఖ్యానించారు. తన నాలుక కోస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన కోనప్ప నా వెంట్రుక కూడా పీకలేవు నేను ఇంటికాడనే ఉంటా రా ఎవరి సత్తా ఏంటో తేల్చుకుందాం అంటూ ఘాటు సవాల్ విసిరారు. తనకు ప్రస్తుతం గన్‌మెన్‌లు లేకపోయినా భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదంతోనే రాజకీయాల్లో ఉన్నానని, ప్రజల కోసం పనిచేస్తున్నానని కోనప్ప తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి



**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**

**జగిత్యాల, పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 5 :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధర్మపురి పర్యటనను విజయవంతం చేయాలని సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పర్యటిస్తారని తెలిపారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ధర్మపురి చేరుకుంటారని మంత్రి తెలిపారు. ధర్మపురి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి గార్డెన్స్ లో నిర్వహించే సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొంటారని మంత్రి వివరించారు. ఆదివారం రాత్రి ధర్మపురిలో బస చేసి సోమవారం తెల్లవారు జామున 2గంటల 30నిముషాలకు ధర్మపురిలో రూ.10కోట్లతో ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణ పనులను భట్టి విక్రమార్క ప్రారంభిస్తారని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్ నిర్మాణ పూజ అనంతరం ఉప ముఖ్యమంత్రి సోమవారం ఉదయం 5గంటల 30నిముషాలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరుతారని మంత్రి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనను ధర్మపురి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.

# హమారా ప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్..**



**మహేశ్వరం, సెప్టెంబర్ 5, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కించపరిచే విధంగా పుస్తక ముద్రణ చేస్తున్న హమార ప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఖైరతాబాద్ సీఐ కు ఫిర్యాదు చేశారు. లేకపోతే అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్, ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు సునీల్ కుమార్, గేటర్ హైదరాబాద్ మాజీ ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, జాల ప్రవీణ్, రాజ్ కుమార్, రాహుల్, శంకర్, శివ పాల్గొన్నారు.

# మదర్ థెరిసా,శ్రీ వెంకటేశ్వర పాఠశాలల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని మదర్ థెరిసా పాఠశాల, శ్రీ వెంకటేశ్వర పాఠశాలల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ రామ లక్ష్మి , ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి , నరసింహారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సమాజ నిర్మాణంలో మరియు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎన లేనిదని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల విశిష్ట సేవలను గుర్తించి వారిని సదా గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఉత్సాహంగా పాఠాలు బోధించి అందరినీ అలరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్కొండ కృష్ణవేణి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన కృష్టష్టమి వేడుకలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణ, గోపికల వేషధారణ లు అతిథులను ఆకట్టుకునారు. పోటాపోటీగా ఉట్టి కొట్టడానికి ప్రయత్నం చేశారు. అనంతరం మధ్యన సమయం నుండి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు విఘ్నేశ్వర, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యాబోధనలో విశిష్ట సేవలు సత్యనారాయణకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి: దోమకొండ, సెప్టెంబర్ 5 :(పోరు తెలంగాణ న్యూస్:)** : దోమకొండ మండల కేంద్రానికి చెందిన నాగరపు సత్యనారాయణ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. లింగంపేట్ మండలం సజ్జన్‌పల్లిలోని ఎంపీయూపీఎస్‌లో స్కూల్ అసిస్టెంట్ (గణితం)గా విధులు నిర్వహిస్తున్న ఆయనను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారు. లింగంపేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సత్యనారాయణకు అవార్డును అందజేశారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో గణితాన్ని బోధిస్తూ, వినూత్న పద్ధతులను అవలంబించి విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందిస్తున్న సత్యనారాయణ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తూ, వారి విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న సత్యనారాయణ కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, దోమకొండ మండల ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

# కృష్ణాష్టమి సందర్భంగా ఘనంగా ఉట్టి కొట్టే కార్యక్రమం



**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 5 :** జైపూర్ మండలం, రామారావుపేట గ్రామపంచాయతీ పరిధిలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు, జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుర సంజయ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి, విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ

# విశిష్ట ప్రతిభా పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 5, 2026 :** రాష్ట్రంలోని కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో విద్యా పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రతిష్ఠాత్మక ప్రతిభా పురస్కారం--2026 ను అందుకున్నారు. 2026--27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్య సాధనలో మంచిర్యాల జిల్లా విశిష్ట ప్రతిభ కనబరిచింది. 2025--26లో 43 వేల 72 మంది విద్యార్థులు ఉండగా, 2026--27లో ఈ సంఖ్య 45 వేల 626కు పెరిగి 2 వేల 554 మంది అదనంగా చేరారు. 2024--25తో పోలిస్తే రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు 10.34 శాతం పెరిగింది. జిల్లాలోని 282 ప్రభుత్వ పాఠశాలలలో 10 శాతానికి పైగా అదనపు నమోదు సాధించగా, మందమర్రి, నస్పూర్, జైపూర్, హాజీపూర్, భీమారం మండలాలలో 10 శాతానికి పైగా నమోదు పెరిగింది. అలాగే 2026--27లో 4 వేల 346 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను వీడి ప్రభుత్వ పాఠశాలలలో చేరడం ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎం ఐ ఎస్, సి సి ఓ లు, సి ఆర్ పి ల సమన్వయంతో చేపట్టిన కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ, సమష్టితో జిల్లాలో విద్యాభివృద్ధి సాధ్యపడింది. మంచిర్యాల జిల్లాకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు లభించింది.

# బీసీలకు అన్యాయం జరుగుతే ఊరుకోం

బీసీలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.....

కొండా సురేఖ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలి.....

ఆసిఫాబాద్ జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలి.....

గజ్జల లక్ష్మణ్ డిమాండ్.....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 05: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం జిల్లా బీసీలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని మున్నూరు కాపు సంఘం పటేల్స్ జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ అన్నారు. బీసీ మహిళ అయిన కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన నిర్ణయంపై ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన డిమాండ్ చేశారు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం పలు అనుమానాలకు తావిస్తోందని గజ్జల లక్ష్మణ్ పేర్కొన్నారు. బీసీలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంతో పాటు, వారి హక్కులు, ప్రాతినిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన ఆసిఫాబాద్ జిల్లాకు ఇప్పటివరకు మంత్రి పదవి దక్కకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. జిల్లాకు రాజకీయ ప్రాధాన్యత కల్పించేలా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్కు మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆసిఫాబాద్ జిల్లా ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, జిల్లాకు మంత్రి పదవి కేటాయించే దిశగా నిర్ణయం తీసుకోవాలని గజ్జల లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు.

# నరహరి ఐఏఎస్ సేవా స్ఫూర్తితో గురువులకు ఘన సన్మానం

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలపై అవగాహన.




**పోరు తెలంగాణ, సెప్టెంబర్ 5 :** సేవే లక్ష్యం.. సమాజమే కుటుంబం అనే స్ఫూర్తితో ముందుకు సాగుతున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఆదేశాలు, మార్గదర్శకత్వంతో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో గురువులకు ఘన సన్మానం నిర్వహించారు. గురువుల పట్ల పరికిపండ్ల నరహరి ఐఏఎస్ కి ఉన్న అపారమైన గౌరవం, కృతజ్ఞతాభావం ఈ కార్యక్రమానికి స్ఫూర్తిగా నిలిచింది. తన జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడంలో గురువుల పాత్రను ఎప్పటికీ మరువకుండా, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించే నరహరి ఐఏఎస్ సేవా దృక్పథాన్ని సమాజంలోకి తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌ను ముఖ్య అతిథి జంగపల్లి రమాదేవి, చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ శివకీర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్ మాట్లాడుతూ, "నరహరి ఐఏఎస్ ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తన ఎదుగుదలకు కారణమైన గురువులను ఎప్పటికీ మరిచిపోరు. గురువులను స్మరించుకోవడం, గౌరవించడం ఆయనలోని గొప్ప సేవా సంస్కారానికి నిదర్శనం. సమాజానికి సేవ చేయాలనే ఆయన స్ఫూర్తితోనే ఆలయ ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోంది" అని అన్నారు. ఆలయ ఫౌండేషన్ సభ్యులు మీలంక సురేష్ మాట్లాడుతూ, ఒక విద్యార్థి విజయం వెనుక తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని అన్నారు. ఆలయ ఫౌండేషన్ సభ్యులు శివచారి మాట్లాడుతూ, గురువులను సన్మానించుకోవడం తమకు అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఒక వ్యక్తి జీవితాన్ని మంచి మార్గంలో నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత గొప్పదని అన్నారు. శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ శివకీర్తి మాట్లాడుతూ, నరహరి ఐఏఎస్ సేవా స్ఫూర్తితో గురువులను గౌరవించడం, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.

# 1000 రోజుల ప్రజాపాలన సందర్భంగా ఆసిఫాబాద్‌లో భారీ ర్యాలీ



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 05: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ కార్యకర్తలతో కలిసి ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు అనంతరం నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని దండే విఠల్ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల మాట వినండి జీవితానికి బంగారు బాట వేసుకోండి

సీపీ అంబర్ కిషోర్ ఝా




**పెద్దపల్లి, పోరు తెలంగాణ, సెప్టెంబర్ 5 :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు.చెడు వ్యసనాలకు, ముఖ్యంగా గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జోన్‌లోని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఎన్టీపీసీ టీటీఎస్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణకుమార్,సైబర్ నేరాల విభాగం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ-- ప్రతి ఒక్కరి జీవితంలో తల్లిదండ్రులే తొలి గురువులని,వారి తర్వాత ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఏ స్థాయికి ఎదిగినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఎల్లప్పుడూ గౌరవించే మనస్తత్వాన్ని కలిగి ఉండాలని సూచించారు. చదువు,వ్యక్తిగత జీవితం లేదా ఇతర అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే వాటిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పంచుకోవాలని తెలిపారు. సమస్యలను మనసులో దాచుకోకుండా వారితో మాట్లాడితే సరైన మార్గనిర్దేశం లభిస్తుందని అన్నారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1908కు తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాల విషయంల వినాయక చవితిని పురస్కరించుకుని తెలంగాణ సైబర్ భద్రతా విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన "వినాయకుడి నుంచి సైబర్ భద్రత పాఠాలు" అనే అవగాహన పోస్టర్‌ను సీపీ అంబర్ కిషోర్ ఝా, డీసీపీ బి.రామ్‌రెడ్డి ఆవిష్కరించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వినూత్న రీతిలో వివరిస్తూ ఈ పోస్టర్‌ను రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశం, రామగుండం సీఐ కృష్ణకుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, బసంత్‌నగర్ ఎస్ఐ శ్రీధర్,రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గాం ఎస్ఐ వెంకట్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.జయరాజ్, స్థానిక కార్పొరేటర్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని రుణవిముక్తులు కావాలి



**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 5 భీమారం:** భీమారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమారం శాఖలో గతంలో రుణాలు తీసుకుని చెల్లించకుండా మొండి బకాయిలుగా ఉన్న ఖాతాదారులు ఈ నెల సెప్టెంబర్ 12వ తేదీ శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకుని రుణవిముక్తులు కావాలని భీమారం శాఖ కార్యనిర్వహణ అధికారి జి. సుబ్బారెడ్డి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా మొండి బకాయిలను వన్‌టైమ్ సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించుకోవాలనుకునే అర్హత కలిగిన ఖాతాదారులు సెప్టెంబర్ 10వ తేదీలోపు బ్యాంకును సంప్రదించాలని ఆయన సూచించారు. అర్హత, సెటిల్మెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఖాతాదారులు నేరుగా ఎస్ బి ఐ భీమారం శాఖను సంప్రదించాలని తెలిపారు అదేవిధంగా, పంట రుణాలు పొందిన రైతు ఖాతాదారులు తమ రుణాలను సక్రమంగా చెల్లించి, గడువులోగా క్రాప్ లోన్ రెన్యూవల్ చేసుకోవాలని ఆయన సూచించారు. సంవత్సరంలోపు పంట రుణాలను రెన్యూవల్ చేసుకునే రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీ రాయితీలకు అర్హత పొందే అవకాశం ఉందని తెలిపారు. రైతు ఖాతాదారులు బ్యాంకు ద్వారా అందిస్తున్న వివిధ రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, తమ కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని జి. సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**పోరు తెలంగాణ ప్రతినిధి//చెన్నూర్// కోటపల్లి :** డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కోటపల్లి మండలంలో గల ఉషోదయ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క భవిష్యత్ నిర్మాతలు, వారికి పిల్లల పట్ల ఎలాంటి భేద-భావాలు ఉండవని టీచర్స్ పిల్లలని మందలించిన అది పిల్లవాని అభివృద్ధి కొరకై అని ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ల అందరినీ శాలువాలతో సత్కరించి అభినందించారు.

# ఫ్యాన్లు, లైట్లు, టీవీ, ఫ్రిజ్ అన్నీ ఆఫ్ చేసినా విద్యుత్ మీటర్ ఎందుకు నడుస్తుంది? కారణం ఇదేనా

ఇంట్లో ఫ్యాన్లు, ఏసీ, టీవీ, ఫ్రిజ్ వంటి పరికరాలు ఆఫ్ చేసినా విద్యుత్ మీటర్ నడుస్తుంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. స్టాండ్‌బై పవర్, ఇన్వర్టర్లు, శాశ్వతంగా కనెక్ట్ చేసిన పరికరాలు విద్యుత్‌ను వినియోగించవచ్చు. అన్నీ డిస్‌కనెక్ట్ చేసిన తర్వాత కూడా మీటర్ వేగంగా నడిస్తే వైరింగ్, లోడ్, మీటర్‌ను నిపుణులతో తనిఖీ చేయించుకోవడం మంచిది. ఇంట్లో ఫ్యాన్లు, లైట్లు, ఏసీ, టీవీ, ఫ్రిజ్‌తో పాటు ఇతర విద్యుత్ ఉపకరణాలన్నింటినీ ఆఫ్ చేసినా కూడా కొంతమంది ఇంట్లో విద్యుత్ మీటర్ నడుస్తూనే ఉంటుంది. అప్పుడు మీటర్ పాడైందా? లేదా మన మీటర్‌పై వేరే వారు కరెంట్ వాడుతున్నారా? అనే డౌట్లు వస్తాయి. అయితే మీటర్ కదులుతున్నంత మాత్రాన అది తప్పనిసరిగా సాంకేతిక లోపం అని అర్థం కాదు. ఇంట్లోని కొన్ని పరికరాలు ఆఫ్ చేసిన తర్వాత కూడా స్వల్పంగా విద్యుత్‌ను వినియోగిస్తూ ఉండొచ్చు.

**స్విచ్ ఆఫ్ చేసినా విద్యుత్ ఎందుకు ఖర్చవుతుంది?**

టీవీలు, సెట్‌టాప్ బాక్సులు, వై-ఫై రౌటర్లు, మైక్రోవేవ్‌లు, కంప్యూటర్లు, ఛార్జర్లు, స్మార్ట్ పరికరాలు వంటి వాటిని రిమోట్ లేదా స్విచ్ ద్వారా ఆఫ్ చేసినా అవి పూర్తిగా విద్యుత్ సరఫరా నుంచి డిస్‌కనెక్ట్ కావు. కొన్ని పరికరాలు స్టాండ్‌బై మోడ్‌లో కొనసాగుతాయి. ఈ సమయంలో స్వల్పంగా విద్యుత్ వినియోగం జరుగుతుంది. దీనినే సాధారణంగా 'స్టాండ్‌బై పవర్' అంటారు. ఇక ఇన్వర్టర్లు కూడా ఇంటి విద్యుత్ వ్యవస్థకు నిరంతరం అనుసంధానమై ఉంటాయి. బ్యాటరీ ఛార్జింగ్, సిస్టమ్ నిర్వహణ కోసం అవి కొంత విద్యుత్‌ను వినియోగించవచ్చు. అందువల్ల ఏసీ, ఫ్యాన్ మాత్రమే ఆఫ్ చేసినంత మాత్రాన ఇంటి మొత్తం విద్యుత్ వినియోగం సున్నాకు చేరదు.

**అన్ని ప్లగ్‌లు తీసేసినా మీటర్ నడిస్తే?**

మీరు అన్ని ఉపకరణాలను ఆఫ్ చేయడంతో పాటు వాటి ప్లగ్‌లను కూడా తీసేసిన తర్వాత మీటర్ వినియోగ సూచిక వేగంగా కొనసాగితే మాత్రం సమస్యను పరిశీలించాల్సి ఉంటుంది. ఇంటి వైరింగ్‌లో లోపం, మీకు తెలియని విద్యుత్ లోడ్, శాశ్వతంగా కనెక్ట్ చేసిన పరికరం లేదా మీటర్‌లో సాంకేతిక సమస్య కారణం కావచ్చు. అయితే వైరింగ్‌ను స్వయంగా తొలగించడం లేదా మీటర్‌ను తాకడం



ప్రమాదకరం. అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్‌తో ఇంటి వైరింగ్, లోడ్‌ను తనిఖీ చేయించుకోవడం మంచిది.

**ఇంట్లోనే ప్రాథమికంగా ఎలా చెక్ చేయాలి?**

ముందుగా ఏసీ, ఫ్యాన్, టీవీ, ఫ్రిజ్ వంటి పరికరాలను ఆఫ్ చేయాలి. తర్వాత ఛార్జర్లు, రౌటర్లు, సెట్‌టాప్ బాక్సులు తదితర పరికరాల ప్లగ్‌లను తీసేయాలి. ఇన్వర్టర్ వంటి శాశ్వతంగా అనుసంధానమైన పరికరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

# ఆ దేశంలో ఆకాశాన్ని తాకే బిల్డింగ్స్ ఎన్ని ఉన్నా వాటిల్లో 4వ ఫ్లోర్ ఉండదు! ఎందుకంటే..?



చైనాలో కొన్ని భవనాల లిఫ్టుల్లో 4వ అంతస్తు కనిపించకపోవడం వెనుక ఆసక్తికరమైన కారణం ఉంది. మాండరిన్ భాషలో 4 సంఖ్య ఉచ్చారణ 'మరణం' అనే పదంతో దాదాపు సమానంగా ఉండటంతో చాలామంది దీనిని అశుభంగా భావిస్తారు. అందుకే కొన్ని భవనాల్లో 4, 14, 24, 34 వంటి నంబర్లను వదిలేస్తారు. సాధారణంగా మూడో ఫ్లోర్ తర్వాత నాలుగో ఫ్లోర్ వస్తుందని తెలిసిందే. కానీ ఓ దేశం ఉంది అక్కడ అసలు 4వ ఫ్లోర్ అనేదే ఉండదంటే నమ్ముతారా? ఇంటి కోసం నిర్మించే బిల్డింగ్స్ కావు.. హోటల్స్, కమర్షియల్ బిల్డింగ్స్ అన్నీ కూడా అంతే. అసలు ఎందులో కూడా నాలుగో ఫ్లోర్ అనేదే ఉండదంట. ఆ దేశం ఏదంటే చైనా. అభివృద్ధిలో ఎంతో ముందు ఉన్న చైనాలో ఇలాంటి వింత ఎందుకు ఉందో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..

**ఇంజనీరింగ్ కారణం కాదు.. పాత నమ్మకమే!**

చైనా భవనాల్లో 4వ అంతస్తు లేకపోవడానికి ఎలాంటి ప్రత్యేక ఇంజనీరింగ్ కారణం లేదు. ఇది ప్రధానంగా చైనీస్ భాష, సంస్కృతిలో శతాబ్దాలుగా కొనసాగుతున్న ఓ నమ్మకంతో ముడిపడి ఉంది. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ (రాజప్రీ) నివేదికల ప్రకారం, చైనాలో చాలామంది 4వ సంఖ్యను అశుభకరమైనదిగా భావిస్తారు. అందుకే కొంతమంది భవన యజమానులు, డెవలపర్లు లిఫ్ట్ నంబరింగ్‌లో 4ను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తారు.

**4 ఉచ్చారణే అసలు కారణం**

మాండరిన్ చైనీస్ భాషలో 4 అనే సంఖ్యను 'ం' అని ఉచ్చరిస్తారు. 'మరణం' అనే పదాన్ని 'ం' అని అంటారు. ఈ రెండు పదాల ఉచ్చారణ దాదాపు ఒకేలా ఉండటంతో 4 సంఖ్యకు మరణంతో ప్రతికూలమైన సాంస్కృతిక అనుబంధం ఏర్పడింది. ఈ కారణంగానే కొంతమంది చైనీయులు 4 సంఖ్యను తమ జీవితంలో శుభప్రదంగా భావించరు.

**14, 24, 34 అంతస్తులకూ అదే పరిస్థితి**

ఈ నమ్మకం కేవలం 4వ అంతస్తుకే పరిమితం కాదు. కొన్ని భవనాల్లో 14, 24, 34 వంటి 4తో ముగిసే అంతస్తుల నంబర్లను కూడా వదిలేస్తారు. ఉదాహరణకు, వాస్తవంగా నాలుగో అంతస్తు ఉన్నప్పటికీ లిఫ్ట్‌లో దానికి బదులుగా 5 అనే నంబర్ కనిపించవచ్చు. అలాగే 13 తర్వాత నేరుగా 15 లేదా 23 తర్వాత 25 కనిపించే భవనాలు కూడా ఉండొచ్చు. అయితే చైనాలోని ప్రతి భవనంలోనూ ఈ విధమైన నంబరింగ్ ఉండదు. ఇది ప్రభుత్వ నిబంధన కాదు. ప్రజల విశ్వాసాలు, సాంస్కృతిక అభిరుచులను దృష్టిలో పెట్టుకుని కొంతమంది బిల్డర్లు మాత్రమే ఇలా చేస్తారు.

**8 సంఖ్యకు మాత్రం ప్రత్యేక గౌరవం**

4 సంఖ్యను అశుభంగా భావించే నమ్మకానికి పూర్తిగా విరుద్ధంగా చైనాలో 8 సంఖ్యను అదృష్టవంతమైనదిగా చాలామంది భావిస్తారు. దీనికి కూడా భాషలోని ఉచ్చారణతో సంబంధం ఉందని చెబుతారు. సంపద, శ్రేయస్సుతో సంబంధం ఉన్న పదాలతో 8 సంఖ్య ఉచ్చారణకు ఉన్న పోలిక కారణంగా దీనికి శుభప్రదమైన గుర్తింపు వచ్చింది. చైనాలో సంఖ్యలు కేవలం లెక్కించడానికి మాత్రమే ఉపయోగించే అంకెలుగా చాలామంది చూడరు. వాటి ఉచ్చారణ, అర్థం, సాంస్కృతిక నమ్మకాలు కూడా ప్రజల నిర్ణయాలను ప్రభావితం చేస్తాయి. ఫోన్ నంబర్లు, కారు నంబర్లు, ఇంటి నంబర్లు, వ్యాపార నంబర్లు, వివాహ తేదీలు వంటి వాటిని ఎంచుకునే సమయంలో కూడా కొందరు శుభప్రదంగా భావించే సంఖ్యలకు ప్రాధాన్యత ఇస్తారు. అందుకే చైనాలోని ఓ భవనంలో లిఫ్ట్‌లో 3 తర్వాత నేరుగా 5 కనిపిస్తే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అక్కడ 4 లేకపోవడానికి కారణం ఇంజనీరింగ్ కాదు.. భాషతో ముడిపడిన ఓ పురాతన సాంస్కృతిక నమ్మకం.

## భారతీయ పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!











ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్తా ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవాలను అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభవన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభవన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.

భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట.

సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

# మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!



గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?

### గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూం×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

### ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

### లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?

ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

### గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

### 9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

### బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

### బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

### శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

## గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి?



అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పోటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

# కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!



కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

## గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..?

# నిపుణులు ఏం చెబుతున్నారు..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ ప్రతి వ్యక్తి పరిస్థితి వేరు కావడం వల్ల వైద్యులతో మాట్లాడి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి మందుల వాడకానికి ప్రత్యామ్నాయాలు ఉంటే అవి కూడా పరిశీలించాల్సి ఉంటుంది.